TELUGU NEWS INTERNATIONAL
అంతర్జాతీయ తెలుగు వార్తా వేదిక
WWW.TNILIVE.COM

# గాంధీయిజమే నిజమైన శాంతియిజం-డల్లాస్‌లో మల్లు



ప్రపంచంలో ఏ మూల చూసిన అశాంతి, అల్లర్లు అడ్డూఅదుపు లేకుండా చెలరేగిపోతున్నాయని అటువంటి వాటికి సరైన మందు గాంధీయిజమేనని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, సంయుక్త ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం ఉదయం ఇర్వింగ్‌లోని మహాత్మా గాంధీ స్మారకస్థలిని ఆయన సందర్శించిన అనంతరం మాట్లాడుతూ శాంతికాముకులు అందరికీ గాంధీజి ప్రవచిత సూత్రాలే ఆదర్శమని, శాంతియిజానికి గాంధీయిజమే నిజమైన స్నేహితుడని ఆయన పేర్కొన్నారు. స్మారకస్థలి కార్యవర్గ సభ్యులు డా.తోటకూర ప్రసాద్, కల్వల రావు తదితరులు మాట్లాడుతూ భారతదేశం నుండి వచ్చే అతిథులందరూ ప్రత్యేకంగా ఈ స్మారకస్థలిని సందర్శించడం గాంధీజి పట్ల వారికున్న అభిమానానికి, గౌరవానికి నిదర్శనమని పేర్కొన్నారు.


Mahatma Gandhi